అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 142. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.13.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## రాహుల్‌కు లక్నో కోర్టు సమన్లు

లక్నో: అమృత్ తెలంగాణ:కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్‌కు లక్నో కోర్టు సమన్లు జారీ చేసింది. తన భారత్ జోడో యాత్రలో భాగంగా 2022లో ఆర్మీపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యల ఆరోపణలపై న్యాయస్థానం ఈ చర్యకు దిగింది. ఈ కేసు తదుపరి విచారణను అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేటు అలోక్ వర్మ వచ్చే నెల 24కు నిర్ణయించారు. దీనికి రాహుల్ హాజరు కావాల్సి ఉంటుంది. అంతకముందు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదరు శంకర్ శ్రీవాస్తవ తరఫున లాయర్ వివేక్ తివారీ.. రాహుల్‌పై పరువు నష్టం దావా వేశారు. " భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్.. డిసెంబర్ 16, 2022న ఈ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. కొందరు మీడియా వ్యక్తులతో మాట్లాడుతూ.. డిసెంబర్ 9న చోటు చేసుకున్న భారత్, చైనా ఆర్మీల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ గురించి ఆయన అభ్యంత రకరంగా మాట్లాడారు" అని లాయర్ వివేక్ తివారీ వివరించారు.

## వలసదారుల అణచివేత తగదు

వాటికన్: అమృత్ తెలంగాణ:అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు అమెరికా భారీ బహిష్కరణ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పోప్ ఫ్రాన్సిస్ స్పందించారు. అక్రమంగా ఉన్నారనే కారణంతో వారిని బలవంతంగా పంపించి వేయడమనేది వారి గౌరవాన్ని తగ్గించినట్టే అవుతుందన్నారు. అమెరికా బిషప్‌లకు లేఖ రాసిన పోప్.. వలసదారుల అణచివేతకు ట్రంప్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమం విజయవంతం కాదని పేర్కొన్నారు.నేరస్థుల నుంచి తమ ప్రజలను రక్షించుకునే హక్కు ఆయా దేశాలకు ఉందని పోప్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. అయితే, తీవ్ర పేదరికం, హింస, అభద్రత, దాడులు, వాతావరణ విపత్తుల కారణంగా సరిహద్దులు దాటి వచ్చే వారిని మాత్రం స్వాగతించాలని, వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇందుకోసం తమ సామర్థ్యాల మేరకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అయితే, అమెరికాలో కొనసాగుతున్న ఆపరేషన్‌పై తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు చెప్పిన పోప్.. అది సరైన ఫలితం ఇవ్వదన్నారు.

# చట్టబద్ధత కల్పిస్తాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామనీ, మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో ఓబీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారు రాష్ట్రంలో మూడు శాతం ఉన్నారని చెప్పారు. వారికి ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మూడు పద్ధతుల్లో నమోదు చేయించుకునే అవకాశం కల్పిస్తున్నామని ప్రకటించారు. సీఎం నేతృత్వంలో కలిసొచ్చే పార్టీల నేతలతో ఢిల్లీకి ప్రతినిధుల బృందాన్ని తీసుకెళ్తామనీ, ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు అన్ని పార్టీల అగ్ర నేతలను కలిసి ఓబీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టేలా అన్ని పార్టీలపైనా ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి బీసీ రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నేతలు, సామాజికవేత్తలు, మేధావులు, ప్రజలంతా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జనాభాలో ఓబీసీలు 56 శాతంగా ఉన్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి దశాబ్దాల కలను నిజం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కుల గణన విజయవంతమైతే దేశమంతటా అమలు చేయాల్సి వస్తుందని భయపడేవారే రీ సర్వే కోరుతున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా లక్ష మందికిపైగా సిబ్బందితో పూర్తిగా శాస్త్రీయంగా రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వే జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏయే సామాజిక తరగతుల జనాభా ఎంత ఉందో శాసనసభలో లెక్కలతో సహా సీఎం రేవంత్ రెడ్డి వివరించారనీ, చర్చ కూడా జరిగిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో ఓబీసీల రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తామని నొక్కిచెప్పారు. పార్లమెంట్‌లో కూడా ప్రవేశపెట్టి ఆమోదం పొందడానికి కావలసిన అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు.




కులగణనకు మరో ఛాన్స్

16 నుంచి 28 వరకు మూడు పద్ధతుల్లో నమోదు

ఇంటింటి సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారికోసం మరో అవకాశం ఇస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో మూడు శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొనలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటి వారు ఉద్దేశపూర్వకంగా సమాచారం ఇవ్వలేదని విమర్శించారు. అలాంటి వారందరి కోసం ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సమగ్ర ఇంటింటి సర్వేలో వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరితే అధికారులు ఫోన్ చేసిన వారి ఇంటికెళ్లి అన్ని వివరాలు నమోదు చేసుకుంటారన్నారు. మండల కార్యాలయాల్లోనూ ప్రజా పాలన అధికారులు ఈ పది రోజులు అందుబాటులో ఉంటారనీ, అక్కడ కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా కూడా కుటుంబ వివరాల నమోదుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

## అన్ని సమస్యలపై వారం రోజుల్లో సమావేశం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఆరోగ్యమిత్రలు, 104 ఉద్యోగులు, ప్రభుత్వాస్పత్రుల్లో పని చేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్, స్వీపర్స్, సెక్యూరిటీలు, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలపై వారం రోజుల్లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్ నేతృత్వంలో ఆరోగ్యశ్రీ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.విజయవర్ధన్ రాజు, ఆరోగ్యశ్రీ ఉపాధ్యక్షులు సుమన్, 104 ఉద్యోగ నాయకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, రజాక్, రమేశ్, విజరు కుమార్ తదితరులు మంత్రిని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ వారం రోజుల్లో అన్ని సమస్యలపై సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారని యూనియన్ నాయకులు వెల్లడించారు. ఆరోగ్యశ్రీలో పని చేస్తున్న ఆరోగ్య మిత్రల క్యాడర్ మార్పు, వేతనం పెంపుదల గురించి వివరించగా, వారం రోజుల్లో ప్రత్యేకంగా చర్చించి పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. 104 ఉద్యోగుల బకాయి వేతనాలు, డీఎంఈలోకి మార్పు చేసే విషయంపై వివరిస్తే, ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేస్తామని దామోదర రాజనర్సింహ భరోసానిచ్చారని తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో పని చేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్ , స్వీపర్స్, సెక్యూరిటీలకు ఆరు నెలల బకాయి వేతనం వెంటనే విడుదల చేయాలని కోరగా, త్వరలోనే జీతాలు ఇప్పిస్తానని మంత్రి మాటిచ్చారన్నారు.

అదే విధంగా ఎన్‌హెచ్ఎంలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనీ, కాంట్రాక్ట్ ఏఎన్ఎంల పీఆర్సీ బకాయిలు ఇవ్వాలనీ, ఈసీ ఏఎన్ఎంల పెండింగ్ జీతాలు చెల్లించాలని యూనియన్ నాయకులు కోరారు. వీటితో వివిధ రకాల క్యాడర్లు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# సీఎం చేతిలో సహకార భవిష్యత్

మెదక్ :అమృత్ తెలంగాణ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థల భవితవ్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతిలో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా పీఏసీఎస్, డీసీసీబీ చైర్మెన్లు, వైస్ చైర్మెన్ల పదవీ కాలం ఈ నెల 14తో ముగియనుంది. ఇప్పటికిప్పుడు సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేనందున పదవీ కాలాన్ని పొడిగించాలని ప్రస్తుత చైర్మెన్లు రాష్ట్ర సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని మంత్రి చైర్మెన్లకు హామీ ఇచ్చారు. రాజకీయ సమీకరణాల రీత్యా పాత వాళ్లకే తిరిగి కొంత సమయం ఇవ్వడం ద్వారా సహకార సంఘాల్లో పూర్తి స్థాయిలో అధికార పార్టీ పట్టు బిగించే అవకాశాలున్నాయని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు స్పెషలాఫీసర్లున్నారు. దాంతో ప్రభుత్వం సహకార సంఘాలకు స్పెషలాఫీసర్లను పెట్టాలా..? పాత వాళ్ల పదవీ కాలాన్ని పొడిగించాలా..? అనే విషయంలో మల్లగుల్లాలు పడుతుంది. 2020 ఫిబ్రవరి 16న రాష్ట్రంలో ఉన్న 909 ప్రాథమిక సహకార సంఘాలు, 9 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులతో పాటు జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థలకు ఎన్నికలు జరిగాయి. అదే నెలలోనే చైర్మెన్, వైస్ చైర్మెన్, ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు. ఐదేండ్ల పదవీ ఈ నెల 14వ తేదితో ముగియనుంది. దాంతో రాష్ట్రంలో ఉన్న పీఏసీఎస్, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మెన్, వైస్ చైర్మెన్లంతా మాజీలు కానున్నారు. ఈ నేపథ్యంలో తమ పదవీకాలాన్ని పొడిగించాలని పలువురు డీసీసీబీ చైర్మెన్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొందరు డీసీసీబీ చైర్మెన్లు రాష్ట్ర సహకార శాఖ తుమ్మల నాగేశ్వరరావును మంగళవారం కలిశారు. సహకార సంఘాలకు ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేనందున తమకే కొంత కాలం అవకాశం ఇవ్వాలని కోరినట్టు చెబుతున్నారు. రబీ వ్యవసాయ సీజన్‌తో పాటు ఖరీఫ్ ముందస్తు ప్రణాళికలు ఏప్రిల్ నెలలో చేయాల్సి ఉన్నందున సహకార సంఘాలకు పాలక వర్గాలు ఉండాలని సూచించినట్టు తెలుస్తోంది. విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, ఇతర రుణాలు, రబీ ధాన్యం కొనుగోలు వంటి ముఖ్యమైన రైతు సేవా సహకార కార్యక్రమాలు సహకార సంఘాల ద్వారా జరుగుతున్నందున చైర్మెన్ల పదవీ కాలం పొడిగించడం వల్ల ప్రభుత్వానికి రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని మంత్రి దృష్టికి తెచ్చినట్టు చెబుతున్నారు. చైర్మెన్లు చెప్పిన పలు విషయాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, చైర్మెన్ల పదవీ కాలం పొడగింపు విషయం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చైర్మెన్లకు హామీ ఇచ్చినట్టు సమాచారం.

రాజకీయ సమీకరణను బట్టి నిర్ణయం

రాష్ట్రంలో సహకార సంఘాల్లో అత్యధిక మంది చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. పదేండ్ల పాటు అధికార పార్టీలో ఉన్నందున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో పట్టు బిగించారు. రాష్ట్రంలోని సహకార సంఘాల్లో 65 లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే రైతు సంక్షేమ పథకాలు డీసీసీబీలు, పీఏసీఎస్‌ల




ద్వారా అమలయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున కొందరు డీసీసీబీ చైర్మెన్లు, వైస్ చైర్మెన్లు ఆ పార్టీలో చేరారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్‌రెడ్డితో పాటు పలు డీసీసీబీ చైర్మెన్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మిగతావారూ కాంగ్రెస్ వైపు వచ్చేలా పదవీ కాలాన్ని పొడగించాలని కాంగ్రెస్‌లోని చైర్మెన్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. ఇప్పుడు సహకార పీఏసీఎస్, డీసీసీబీలకు కూడా స్పెషలాఫీసర్లను పెట్టడం సాధ్యమేనా అనేది పరిశీలిస్తున్నారు.

కొత్త సహకార సంఘాలెప్పుడో..

నూతన సహకార విధానం ప్రకారం దేశంలోని ప్రతి గ్రామంలో ఒక్కో ప్రాథమిక సహకార సంఘం, మత్స్య, పాల ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయాలని 2022లో కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాసింది. రాష్ట్రంలో 272 మండలాల్లో ఒకే ఒక సహకార సంఘముంది. 81 మండల కేంద్రాల్లో ఒక్క సంఘమూ లేదు. 2013 తర్వాత రాష్ట్రంలో కొత్త సహకార సంఘాలేర్పడలేదు. 500 పైగా కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా సంఘాల్ని ఏర్పాటు చేయాలా..? పాత సంఘాల్ని విభజించాలా..? అనే విషయాలపై రిపోర్టు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఇటీవల జరిగిన సమావేశంలో అధికారుల్ని ఆదేశించారు. ఇంతలో పదవీ కాలం ముగిసినందున కొత్త సంఘాల ఏర్పాటు ఇప్పట్లో లేనట్టేనని రైతులు అంటున్నారు.

ప్రభుత్వ నిర్ణయం బట్టి ఉంటుంది : రేపల్లె కిరణ్‌కుమార్, జిల్లా సహకార అధికారి

సహకార సంఘాల పదవీ కాలం ముగియనున్నందున రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం బట్టి అమలు చేస్తాం. చైర్మెన్ల పదవీ కాలం పొడగించాలని మంత్రి తుమ్మలను కలిసి కోరారు. ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తుందా..? ప్రత్యేక అధికారుల్ని నియమిస్తుందా..? పదవీ కాలం పొడగిస్తారా..? అనేది గురువారం సాయంత్రం వరకు ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది.

## ఫ్రాన్స్‌లో భారత నూతన కాన్సులేట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఫ్రాన్స్‌లోని మార్సెయిల్‌లో భారత నూతన కాన్సులేట్‌ను ప్రధాని మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. అంతకు ముందు మేక్రాన్‌తో కలిసి భారత అమరవీరులకు మోడీ నివాళులు అర్పించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికుల త్యాగాలకు గుర్తుగా గతంలో ఆ దేశ ప్రభుత్వం మార్సెయిల్ ప్రాంతంలో యుద్ధ స్మారకం నిర్మించింది. కామన్వెల్త్ వార్ గ్రేవ్స్ కమీషన్ చే దీని నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగినట్లు పీఎంఓ వెల్లడించింది. ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై చర్చలు జరిపినట్లు పేర్కొంది. సాంకేతికత, రక్షణ, పౌర అణుఇంధనం, అంతరిక్షం తదితర రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని




అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ మంగళవారం పారిస్ వేదికగా జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు దేశాల అధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటితో ఫ్రాన్స్ పర్యటనను ముగించుకొని.. సాయంత్రానికి అమెరికాకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భేటీ కానున్న ప్రధాని మోడీ.. పలు అంశాలపై చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోడీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. రాష్ట్ర సరిహద్దులు అప్రమత్తం

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, చర్ల సరిహద్దుల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిఘా పెంచారు. ఈ రెండు ప్రదేశాల్లో ఇటు అశ్వారావుపేట రవాణా శాఖ తనిఖీ కేంద్రం, అటు బస్తర్(ఛత్తీస్‌గఢ్) నుంచి తెలంగాణలోకి వస్తున్న కోళ్ల వాహనాలను అడ్డుకుని వెనక్కి పంపుతున్నారు. ఆంధ్రాలోని డెల్టా ప్రాంతంలో పలు పౌల్ట్రీల్లోని లక్షలాది కోళ్ళు మృత్యువాత పడటం, అనంతరం ల్యాబ్ టెస్టుల్లో కోళ్ళకు బర్డ్స్ ఫ్లూ పాజిటివ్, "ఏవీఎన్ ఇన్ఫ్లూయే" వైరస్ సోకినట్టు నిర్ధారణ అవడంతో అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం.. తెలుగు రాష్ట్రాల సరిహద్దులను కట్టుదిట్టం చేసింది. ఆంధ్రా నుంచి కోళ్ల తెలంగాణలోకి అనుమతించొద్దని ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా 24 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. అందులోభాగంగా అశ్వారావుపేట, చర్ల తనిఖీ కేంద్రం వద్ద పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆంధ్రా, బస్తర్‌ల నుంచి తెలంగాణలోకి రవాణా చేస్తున్న కోళ్ల వాహనాలను అడ్డుకుని తిరిగి వెనక్కు పంపిస్తున్నారు. వైరస్ పూర్తిగా



నశించిన అనంతరం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చేవరకూ ఆంక్షలు అమల్లో ఉంటాయని, అప్పటి వరకూ బ్రాయిలర్, లేయర్ కోళ్ల వాహనాలు సహా చిక్స్ వాహనాలు కూడా రాష్ట్రంలోకి అనుమతించమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.అశ్వారావుపేట ప్రాంతానికి పెద్ద బాయిలర్, ఫారం కోళ్లు ఆంధ్రాలోని తిరువూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం నుంచి రవాణా చేస్తారు. వీటిని పశుసంవర్ధక శాఖ అధికారులు వెనక్కి తిప్పి పంపుతున్నారు. చిన్న బాయిలర్ కోళ్లను అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని పౌల్ట్రీ ఫామ్‌లో కొనుగోలు చేస్తున్నారు. మండలంలో సుమారుగా 100 మాంసం దుకాణాలు ఉన్నట్టు యజమానులు తెలిపారు. ఆంధ్రాలో బర్డ్స్ ఫ్లూ సోకడంతో తెలంగాణ సరిహద్దు మండలాల్లో మాంసం విక్రయాలు పడిపోయాయని దుకాణం యజమానులు వాపోతున్నారు. ఈ విషయంపై పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి తమ సిబ్బందితో నిఘా పెట్టామని తెలిపారు. స్థానిక ఎస్‌హెచ్ఓ ఎస్ఐ యయాతి రాజును వివరణ కోరగా.. తమ శాఖ నుంచి నిఘా పెంచామని కానీ, కోళ్ల లోడ్‌లు వెనక్కి పంపమని ఎటువంటి అధికారిక ఆదేశాలు లేవన్నారు.

# వర్సిటీల్లో నియామకాలు జరిగేనా ?

ఓయూ : అమృత్ తెలంగాణ:రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 నుంచి 65 సంవత్సరాల వరకు పెంచుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయడంతో భవిష్యత్తులో నియామకాలు ఉండవా? అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అటు విద్యార్థులు, నిరుద్యోగుల్లో.. ఇటు ప్రొఫెసర్లలోనూ ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. మొదట విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే ప్రకటించిన ఖాళీలను భర్తీ చేసిన తర్వాత వయోపరిమితి పెంచినా ఇబ్బంది ఉండేది కాదని పలువురు అభిప్రాయపడ్డారు. వయోపరిమితిని పెంచాలనే డిమాండ్‌ను యూజీసీ నియమ నిబంధనలకు అనుగుణంగా మార్చాలనే ఆలోచన గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉన్నప్పటికీ ప్రస్తుతం వయోపరిమితిని పెంచిన పరిస్థితుల వెనుక పలు కారణాలు లేకపోలేదు.

ఆర్థిక భారం నుంచి విముక్తి కోసమేనా ?

వయోపరిమితికి ప్రధాన కారణం ఆర్థికపరమైన ఇబ్బందులేనని సర్వత్రా వినిపిస్తున్న మాట. ఒకవేళ అదే నిజమైతే నూతనంగా విశ్వవిద్యాలయాల్లో ఏ విధంగా నియామకాలు జరుపుతారనేది సందేహాస్పదం. ఎప్పటికప్పటికీ ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల్లో వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించుకుంటూ పోతే ఈ



సమస్య ఉండేది కాదు. గత ప్రభుత్వం నియామకాలు చేయలేదు. అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల కొరత తీవ్రంగా ఏర్పడింది.

# సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన

## - ఆత్మహత్యల నివారణ పై అవగాహన.... సదస్సులో మాట్లాడిన పలువురు మేధావులు,,



: మాదకద్రవ్యాల పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్



డాక్టర్ దామోదర రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి ప్రతినిధులు



పిల్లలకు తనదైన శైలిలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సపా పండరి

నిర్మల్ జిల్లా భైంసా : ఫిబ్రవరి 12 అమృత్ తెలంగాణ సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు భైంసా పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణపండపం నందు మాధక ద్రవ్యాల నిర్ములన ఆత్మహత్యల నివారణ అనే అంశముపై నిర్వహించిన అవగాహన సదస్సు లో విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథి డాక్టర్ దామోదర రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా డాక్టర్ నాగేష్, డాక్టర్ రామకృష్ణ గౌడ్ పాల్గొని మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి విద్యార్థులతో గంజాయి, గుట్కా, బీడీ, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాల వల్ల కాలేయం, ఊపిరితిత్తులు, జీర్ణ వ్యవస్థ, కిడ్నీలు చెడిపోయి అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని, ఆర్థికంగా, శారీరకంగా మానసికంగా,సమాజంలో గుర్తింపు తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్, జిల్లా డైరెక్టర్ ఠాకూర్ దత్తు సింగ్, డా. రామకృష్ణ గౌడ్, వాడేకర్ లక్ష్మణ్, సిందే ప్రేమనంద్, సట్ల పోతన్న, మారుతీ పటేల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు దాదాపు 800 వందల మంది విద్యార్థులు,పలు మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ దే

## ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్




అమృత్ తెలంగాణ:పది సంవత్సరాల పరిపాలనలో రైతులను అన్ని విధాలుగా మోసం చేసిన చరిత్ర బి.ఆర్.ఎస్.కె ఉందని అలాంటి వాళ్ళు నేడు రైతుల పేరట గ్రామాలలో మండలలో జిల్లాలలో రాష్ట్రంలో నిరసన తెలపడం సిగ్గుచేటని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ బుధవారం ఆయన మాట్లాడుతూ. టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరసనలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఇప్పటికే గ్రామాల్లో ఆ పార్టీ మునిగిపోయి ఉందనీ గత ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేస్తానని ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి వారి పనితీరును గమనించే ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు ఇందిరమ్మ ప్రభుత్వం చెప్పిన ప్రతి మాట ఇచ్చిన

ప్రతి హామీ ఆర్థిక వెసులుబాటు చూసుకొని ప్రజలకు నెరవేరుస్తుందని అన్నారు ఈ కార్యక్రమం లో ఆత్రం రాజేశ్వర్ ఆత్రం పెంబి మండల్ చైర్మన్ ఆత్రం వసంత్ రావు ఊర్వత ఆనంద్ రావు వెడ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ సీనియర్ నాయకులు నాంపల్లి వేణుగోపాల్ మాతృమూర్తి లక్ష్మి అనారోగ్యంతో మృతి .



నాంపల్లి వేణుగోపాల్ కుటుంబాన్ని సానుభూతి తెలియజేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ: బీజేపీ సీనియర్ నాయకులు నాంపల్లి వేణుగోపాల్ మాతృమూర్తి లక్ష్మి అనారోగ్యంతో మృతి . విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉష్కం రఘుపతి అకుల ప్రవీణ్.రాకేష్.తదితరులున్నారు. కందుల కొనుగోళ్ల పరిమితి పెంపు జిల్లాలో ప్రస్తుతం ఉన్న కందుల కొనుగోళ్ల పరిమితిని పెంచాల నే వినతి మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు ప్రస్తుతం ఉన్న 3.35 క్వింటాళ్ల పరిమితిని ఎనిమిది క్వింటాలకు పెంచుతూ రెండు మూడు రోజుల్లో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేస్తుందని అన్నారు రైతులు తమ పంట ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు జొన్నల విషయంలోనూ మంత్రితో చర్చించామని ఎకరానికి 20 కింటలకు పైగా దిగుబడి వచ్చే అవకాశం ఉన్నందున పరిమితిని పెంపు చేస్తూ ముందే ఉత్తర్వులు ఇవ్వాలని ఆయనను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు రైతులు తక్కువ ధరతో దూర ప్రాంతాలకు వెళ్లి పంటలను అమ్ముకోవాల్సిన అవసరం లేదని స్థానిక మార్కెట్లోనే మద్దతు ధరతో విక్రయించుకోవాలని ఆయన అన్నారు.

# భూభారతి నూతన చట్టంపై , విత్తన చట్టాలపై రైతులకు అవగాహన సదస్సు



చండూరు : అమృత్ తెలంగాణ:గట్టుప్పల మండలం లోని నామాపురం గ్రామంలో లీప్స్, గ్రాస్ సుచింత సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలు భూ భారతి చట్టం విత్తనచట్టాలు, వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూభారతి రూపశిల్పి వ్యవసాయ భూమీ చట్టాల నిపుణులు భూమి సునీల్ ప్రస్తుత వ్యవసాయ భూ భారతి చట్టం రూపకల్పన కమిటీ సభ్యులు గత 24 సంవత్సరాలుగా భూమి హక్కుల పైన వాటి అమలుపైన అనేక పోరాటాలు చేస్తూ వచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధరణి చట్టం ఏర్పడినది అన్నారు. ఈ చట్టం ద్వారా సంపన్నులకే అనేక లాభాలు జరిగినాయి అని పేదలు భూమిపై హక్కు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు భూమిపై హక్కు ఉండటానికి భూభారతి చట్టంలో అనేక మార్పులు చేర్పులు చేశామని చట్టం అమలుకు తాసిల్దార్ కు, ఆర్డీవోకు ప్రత్యేక అధికారాలను పొందుపరచడం జరిగిందన్నారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాలు వాటి అమలు వేగవంతం అవుతుందని తెలిపారు ఈ చట్టం తేవడానికి భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో భూ చట్టాలను పరిశీలించి అధ్యయనం చేసి భూభారతి చట్టాన్ని రూపకల్పన చేశామని అన్నారు. భూభారత్ చట్టంలో ఎంతో నైపుణ్యం కలిగిన విజ్ఞానవంతులు ఉన్నారని చట్టం అమలులో చేయడానికి ఎలాంటి లోసికులు జరగకుండా చట్టం ఏర్పడిందని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయింది అందులో భూ హక్కుల పైన ఎన్ని సమస్యలు ఉన్నాయో అని పేపర్ మీద రాస్తే నాకు వచ్చిన ఆలోచన ప్రకారం 90 భూ సమస్యలు వచ్చినాయి అందులో ఇంకా క్రోడీకరిస్తే 75 ప్రధాన సమస్యలు వచ్చాయన్నారు. లీప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భూ చట్టాలపై విత్తన చట్టాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకొని జిల్లాలో లీప్స్, గ్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నామాపురం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. దేశంలో రెవెన్యూ చట్టాలు సుమారు ఐదువేలకు పైన ఉన్నాయని అన్నారు. వీటిపై ప్రజలకు ఎలాంటి అవగాహన లేదని అవగాహన చేసుకుంటే భూసమస్యలు పరిష్కారమయ్యేవని తెలిపారు. విత్తన చట్టాల గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారము విత్తన కంపెనీదారుల నుండి నష్టపరిహారము జిల్లా కన్స్యూమర్ కోర్టుల ద్వారా పొందవచ్చు అన్నారు వీటిపైన సమగ్రమైన అవగాహన కలిగి ఉంటేనే సాధ్యమవుతుందని తెలియజేశారు. తిరందాస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు భూ హక్కుల పైన విత్తనాకుల పైన అనేక సమస్యల పైన ఆగాను లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వము భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు దీనిపై ప్రజలు అవగాహన కల్పించుకొని చట్టాలను అమలు చేసుకునే విధంగా చైతన్యం కావాలని ఈసందర్భంగా రైతులను కోరారు .కరుణాకర్ దేశాయ్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా గత ప్రభుత్వ పాలకులు హైదరాబాద్ చుట్టూ కొన్ని వేల ఎకరాలను దుర్మార్గంగా ఆక్రమించుకున్నారని చట్టంలో ఉన్న లొసుగుల ద్వారా వారికి ఎసులుబాటు కలిగిందని దీనిపైన సోషల్ మీడియాలో అనేక సందర్భాలుగా ప్రస్తావించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి చట్టాన్ని తొలగించాలని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డితో చర్చించామన్నారు అందులో భాగంగానే భూభారతి చట్టం ఏర్పడింది, ఈ చట్టం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జీవన్ కుమార్ హైకోర్టు సీనియర్ న్యాయవాది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూచట్టాల పైన కోర్టులలో లక్షల కేసులు మూలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులతో మధ్యతరగతి భూమి కలిగిన వ్యవసాయదారులు ఎంతో నష్టపోతున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా పేద రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. డాక్టర్ కంచుకట్ల సుభాష్ అధ్యక్షులు గ్రామాభివృద్ధి సేవా సమితి ( గ్రాస్ )స్వచ్ఛంద సంస్థ తరఫున మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో భూ హక్కుల పైన విత్తన చట్టాల పైన రైతులు వివిధ సమస్యల పైన ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అందులో భూమి సునీల్ రామాపురం గ్రామానికి రావడం ఎంతో సంతోషకరమని వీరి యొక్క అమూల్యమైన సందేశము గ్రామీణ పేద ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. కంచుకట్ల సంపత్ మునుగోడు నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా గ్రామంలో గత ప్రభుత్వాలయంలో ఎమ్మెల్యే మాపార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు 1950 సంవత్సరాలనుండి భూమిని కొనుగోలు చేసిన సాదా బైనామాము ద్వారా ఖరీదు చేసిన భూములు నేటికీ అమలు కాలేదని తెలిపారు ప్రభుత్వాలు ఎన్ని మారినా భూమి మాపై రికార్డులో ఎక్కలేదని కమిషన్ సభ్యులకు రైతులు తెలియపరిచారు మా గ్రామంలో సాదా బైనమాలు ఎక్కువ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని భూమి సునీల్ కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్, కరుణాకర్ దేశాయ్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది జీవన్ కుమార్, కంచుకట్ల సుభాష్ గ్రాస్ అధ్యక్షులు ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్, కంచుకట్ల సంపత్ మాజీ సర్పంచ్, మహేశ్వరం సతీష్, పగడాల లింగయ్య, గొట్టిముక్కుల ప్రకాష్ రామకృష్ణయ్య కంచుకట్ల యాదయ్య జాజుల యాదయ్య, ఈద ,శేఖర్ సురిగి వెంకటేష్, భీమనపల్లి రాములు మాజీ ఉపసర్పంచ్, దేవనపల్లి ధర్మయ్య నడ్డి లచ్చయ్య జనగాం యాదయ్య హైదరాబాద్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రజావాణి, ప్రజాఫిర్యాదుల పరిష్కార బహిరంగ విచారణ : జిల్లా పాలనాధికారి రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పైలెట్ ప్రజావాణి, ప్రజాఫిర్యాదుల పరిష్కార బహిరంగ విచారణ లో భాగంగా బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తన క్యాంప్ కార్యాలయం లో రాజస్థాన్ నుండి వచ్చిన భారతీయ సామాజిక కార్యకర్త మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్,సివిల్ సొసైటీ యాక్టివిటీ నిఖిల్ డే తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి మండలం లో ఎంపిడిఓ కార్యాలయాలలో ఫెసిలిటీస్ సెంటర్లు ప్రారంభించి ప్రతీ మండలం లోని ఆర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి వెనువెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయి ప్రజావాణి లో ముఖ్యంగా ప్రజాపాలన దరఖాస్తులు గ్యాస్ సబ్సిడీ, గృహజ్యోతి 0 విద్యుత్ బిల్, రుణమాఫీ సమస్యలు, అటవీ హక్కుల సమస్యలు, రేషన్ పెన్షన్ డిలీట్ సమస్యలు పై జిల్లాలో మొదటి సారిగా మండల స్థాయిలో ప్రారంభం ఆయిన మండల స్థాయి ప్రజావాణి పైలెట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా రాజస్థాన్ నుండి వచ్చిన భారతీయ సామాజిక కార్యకర్త మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్,సివిల్ సొసైటీ యాక్టివిటీ నిఖిల్ డే పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణలో గత రెండు రోజులుగా పాల్గొని ఆర్జీదారుల సమస్యలను అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వందల సంఖ్యలో పిర్యాదు దారులు వరుసగా ఒక్కొక్క పిర్యాదుదారులు తమ సమస్యను చెప్పటం వెంటనే సంబంధిత అధికారులు స్పందించటం , గ్యాస్ సబ్సిడీ లాంటి కొన్ని సమస్యలు అక్కడికక్కడే కూడా పరిష్కారం అవుతున్నాయని ఇందుకు దేశం లోనే ఇంత మంచి కార్యక్రమాన్ని అదిలాబాదు లో ప్రారంభించి ప్రజలనుండి మంచి స్పందన వస్తున్నందుకు ప్రత్యేకంగా జిల్లా పాలనాధికారిని అభినందించారు. రాష్ట్రం లో మొట్టమొదటి సారిగా ప్రజావాణి మండల స్థాయిలో అదిలాబాద్ జిల్లాలోనే ప్రారంభించి సమస్యలతో ఉన్న ప్రజలు జిల్లా కేంద్రానికి,హైదరాబాద్ లాంటి దూర ప్రయాణాలు చేసి సమస్యలు చెప్పవలసిన అవసరం లేకుండా దగ్గరలో ఉన్న మండల కేంద్రము లో చెప్పుకునే అవకాశం మళ్ళీ నెలలో రెండు సార్లు దరఖాస్తు చేసుకున్న ప్రజలు,అధికారులు ఓకే సారి కలుసుకుని పబ్లిక్ హియరింగ్(ప్రజా విచారణ) అనేది మొదటి సరిగా వచ్చిన అవకాశమని అందరూ దీనిని సద్వినియోగం చేసుకుంటున్నారని మరొకసారి కలెక్టర్ కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం ఇలాగే ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ హర్ష , తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# ఘనంగా ప్రారంభమైన మేడారం చిన్న జాతర.. పోటెత్తిన భక్తులు









తాడ్వాయి : అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని వనదేవతలు సమ్మక్క సారలమ్మ చిన్నారి జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మేడారం వనదేవతల జాతర ఆదివాసి ఆచారాల సాంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండేళ్లకోసారి జరిగే మాహా జాతర తర్వాత సంవత్సరం జరిగే చిన్న జాతర. మినీ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్రాల నుండి సందర్శకులు భారీగా తరలివచ్చారు. జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి వనదేవతలను దర్శించుకుంటున్నారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు- గోవిందరాజు వనదేవతలకు బంగారాన్ని (బెల్లం) సమర్పించి ముక్కులు చెల్లించుకుంటున్నారు. నేటి నుండి ప్రారంభమైన మినీ జాతర ఈ నెల 15 వరకు కొనసాగనుంది. అధికారులు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జాతర పరిసరాలను వివిధ శాఖ అధికారులతో సందర్శించి పరిశీలించారు. నిరంతరం మినీ జాతర కార్యక్రమాల్లో నిరంతరం సందర్శించి పరిశీలించారు. జాతర అభివృద్ధి పనులు భక్తులకు సౌకర్యం ఉండే విధంగా అన్ని సౌకర్యాలు చేపట్టారు.

మేడారంలో పోలీసుల భారీ బందోబస్తు

మినీ మేడారం జాతర బుధవారం ఘనంగా ప్రారంభం కాగా భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందుగానే ప్రణాళిక ప్రకారం ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ముందస్తు చర్యలు చేపట్టారు. మేడారంలో అసాంఘిక కార్యక్రమాలు, క్రైమ్ లు, దొంగతనాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా మినీ మేడారం జాతరలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీసులు ఎప్పటికప్పుడు ద్విచక్ర వాహనాల ద్వారా, కంట్రోల్ రూమ్ లో నిరంతరం పరిశీలిస్తూ సందర్శకులు సురక్షితంగా వనదేవతలను దర్శించుకుని వెళ్లే విధంగా అన్ని చర్యలు చేపట్టారు.

నిరంతర విద్యుత్ వెలుగులు

మినీ మేడారం జాతరలో సిఎండి వరుణ్ రెడ్డి మినీ జాతరను ముందస్తుగానే సందర్శించి విద్యుత్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అప్పటినుండి భూపాలపల్లి ములుగు జిల్లాల ఎస్సీ మల్సూర్ నాయక్, ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డిఇ పులుసం నాగేశ్వరరావు లు నిరంతరం జాతరలో ఉంటూ విద్యుత్ నిరంతరం ఉండేలా చర్యలు చేపట్టారు. మేడారంలో నిరంతర విద్యుత్ వెలుగులు విరిజంబుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

సురక్షితమైన ఆర్టీసీ బస్సు సౌకర్యం

మేడారం మినీ జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేకమైన ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. 200 బస్సులు 400 సర్వీసులతో ఆర్టీసీ బస్సు సురక్షితంగా ప్రయాణిస్తుంది. భక్తులు ఆర్టీసీ బస్సు ద్వారా గద్దెల ప్రాంగణంలో దిగి వనదేవతలను దర్శించుకుని మళ్ళీ ఆర్టీసీ బస్సుల ద్వారా సురక్షితంగా ఇండ్లలకు వెళ్లే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారు.

నిరంతర వైద్య సేవలు

మేడారం మినీ జాతరలో భక్తులకు అనారోగ్య సంబంధించిన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. మినీ జాతరకు వారం రోజుల ముందు నుండే వైద్య సేవలు అందిస్తున్నారు. ఏదైనా ఎమర్జెన్సీ ఆరోగ్య సమస్యలు వస్తే 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచారు. మేడారానికి వచ్చే భక్తులకు ఆరోగ్య వైద్య పరంగా సేవలందిస్తున్నారు.

ఎండోమెంట్ అధికారులు, పూజారులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు

ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, పూజల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, అధ్యక్షులు సిద్దబోయిన భోజారావు, ప్రధాన పూజరి రానా రమేష్ లు దగ్గర ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా, తొక్కిసలాటలు జరగకుండా పోలీసుల సహకారంతో ఎలాంటి దొంగతనాలు జరగకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తూ, వనదేవతల దర్శనాలను సులువుగా జరిగే విధంగా గద్దెల ప్రాంగణంలో ఉండి దర్శనాలు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లో ఉన్నవారికి మంచినీటి సౌకర్యం కూడా కల్పించారు.

తప్పిపోయిన వారి సేవ కేంద్రాలు

తప్పిపోయిన భక్తులకు కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు మైకుల ద్వారా అనౌన్స్ చేసి తప్పిపోయిన వారిని వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎక్కడ తప్పిపోయిన వారిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు.

# మండె మెలిగే.. మేడారం వెలిగే..

తాడ్వాయి :అమృత్ తెలంగాణ: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మల మినీ జాతర బుధవారం ఉదయం ప్రారంభమైంది. వడ్డెలు సమ్మక్క-సారలమ్మ కొలువైన మేడారం, కన్నెపల్లికి ద్వార బంధనం చేసి జాతర ప్రారంభించారు. సమ్మక్క పుట్టిన బయ్యక్కపేట, సారలమ్మ జన్మించిన కన్నెపల్లి, జంపన్న, నాగులమ్మ కొలువైన కొండాయి, పగిడిద్దరాజు కొలువైన పూనుగొండ్ల లోనూ జాతరల సందడి నెలకొంది. ములుగు శివారు గట్టమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు మేడారం చిన్నజాతరకు వెళ్తూ గట్టమ్మను దర్శనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ములుగు మన్నెంలో జాతరల సందడి నెలకొంది. మేడారం, కన్నెపల్లిలో మండెమెలిగే పండుగను సమ్మక్క-సారలమ్మ పూజారులు ఘనంగా నిర్వహించారు. మొదటగా సమ్మక్క పూజా మందిరంలో తల్లి గద్దెను, పూజా సామగ్రిని పూజారులు సిద్ధబోయిన మునీందర్, కృష్ణయ్య శుద్ధి చేశారు. అనంతరం పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారుల కుటుంబాలకు చెందిన ఆడపడుచులు తల్లి గద్దెకు అలుకుపూతలు నిర్వహించి, ముగ్గులతో అలంకరించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి డోలివాయిద్యాల నడుమ గ్రామంలోని బొడ్రాయి, పోచమ్మ గుళ్లకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి ప్రధాన పూజారి సిద్ధబోయిన నితిన్ ఇంటి నుంచి మామిడి తోరణాలు, పసుపు, కుంకుమలు తీసుకుని గ్రామ శివారుకు చేరుకుని ధ్వజ స్తంభాల వద్ద కల్లు, సాక బెట్టారు. అక్కడి నుంచి సమ్మక్క పూజా మందిరానికి చేరుకుని నైవేద్యం సమర్పించారు. మండెమెలిగే పండుగతో మినీ జాతర ప్రారంభమైనట్టు పూజారులు సంకేతాలు ఇచ్చారు. కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయంలో పూజారి కాక సారయ్య అమ్మవారి పూజా సామగ్రిని, పూజామందిరాన్ని నీటితో కడిగి శుభ్రం చేశారు. తల్లి అడెరాలను శుద్ధి చేసి అలంకరించారు. బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి, అడెరాలకు చీరె, సారె, పసుపు, కుంకుమ సమర్పించారు. పూజామందిరాన్ని పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ అర్రెం లచ్చు



పటేల్, సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన మునిందర్, కొక్కర కృష్ణయ్య, మల్లెల సత్యం, బొక్కన్న, లక్ష్మయ్య, సిద్ధబోయిన స్వామి, వసంతరావు, నర్సింగరావు, జనార్ధన్, మేడారం అభ్యుదయ సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన భోజారావు, మహేష్, వంశీ, సిద్ధబోన అరుణ్, అనిల్, సిద్ధబోయిన పాపారావు, సందీప్ దోబె నాగేష్, కొక్కెర రమేష్, రానా రమేష్, సిద్ధబోయిన సురేందర్, పూర్ణచందర్, పీరిల వెంకన్న, వట్టం సమ్మయ్య, సారలమ్మ పూజారులు కాక సారయ్య, కాక కిరణ్, అమృత, కనకమ్మ, కాక వెంకటేశ్వర్లు, భుజంగరావు, సోలం వెంకటేశ్వర్లు, చేల సత్యం ఎల్ఐసీ హన్మకొండ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్..

మేడారం జాతరలో కోడిని గద్దెల వైపు ఎగురవేసి ఎదురుకోళ్ల మొక్కు సమర్పిస్తారు. అక్కడే విడిది చేసి వండుకొని బంధుమిత్రులతో విందు చేసుకుంటారు. అయితే పలు జిల్లాల్లో బాయిలర్ కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకుతుండటం, ప్రభుత్వం అప్రమత్తమై కొద్దిరోజులు చికెన్ తినొద్దని సూచిస్తున్న నేపథ్యంలో చిన్న జాతరపై ప్రభావం పడనుంది. బాయిలర్ కోళ్లను తినొద్దని ప్రభుత్వం చెప్పడంతో నాటుకోళ్లకు డిమాండ్ పెరిగింది.

# సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తరలిరావాలి

పెద్దవంగర:అమృత్ తెలంగాణ: గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలకు తరలిరావాలని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గిరిజన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజారాల అభివృద్ధికి సేవాలాల్ చేసిన కృషిని కొనియాడారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేసి, సంస్కరణలకు సేవాలల్ శ్రీకారం చుట్టారన్నారు. ఈ నెల 15న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే



సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తండాల నుండి గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ జ్యోతి వెంకన్న, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, ధరావత్ శంకర్ నాయక్, బానోత్ సోమన్న, బానోత్ చంద్రశేఖర్, నాయకులు సుధాకర్, రమేష్, యాకన్న, మోతిరాం తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రాలేక పారిపోయిన రాహుల్ గాంధీ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హామీలపై ప్రజలు నిలదీస్తారని భయపడ్డ రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనకు రాలేక పారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా శంఖారావం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించారనీ, అది అమలు కానందునే మళ్లీ వచ్చేందుకు రాహుల్ గాంధీ భయపడ్డారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నాయకులను చూసి కాకుండా రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీలను చూసి ప్రజలు ఓట్లేసినట్టు చెబుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ సర్కారు ఒక్కో మహిళకు నెలకు రూ. 2,500 చొప్పున 14 నెలలకు



రూ. 35 వేలు బాకీ పడిందని తెలిపారు. కేసీఆర్ కిట్ల పంపిణీని ఆపేసిందనీ, మానవత్వం లేకుండా రేవంత్ సర్కార్ పాలన చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రులపై శ్రద్ధ పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. పెన్షన్లను రూ. 4 వేలకు పెంచుతామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు భద్రత లేని పరిస్థితి దాపురించిందనీ, రేవంత్ రెడ్డి పాలనలో నేరాల రేటు 20 శాతం పెరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో తరచూ మతకల్లోలాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీటీవీల్లో 70 శాతం పని చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల్లేకుండా చేయాలనే దిశగా కేంద్రం అడుగులేస్తోంది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని దండకారణ్యంపై భద్రతా బలగాలు పట్టుసాధించే దిశగా ఆపరేషన్‌ను ముమ్మరం చేశాయి. ఎదురుకాల్పుల పేరిట జరుగుతున్న భీకరయుద్ధంలో అమాయక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.

మావోయిస్టులపై ఎదురుదాడి

మావోయిస్టుల హింస 47 శాతం తగ్గినట్టు కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. 2010 నాటితో పోలిస్తే, 2024లో జరిగిన హింస వల్ల పౌరులు, భద్రతా సిబ్బంది మృతుల సంఖ్య కూడా 64 శాతం తగ్గినట్టు ప్రభుత్వం చెప్పింది. మంగళవారం లోక్‌సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రారు ఓ ప్రశ్నకు బదులు ఇచ్చారు. 2024లో ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదం కేసులు 267గా నమోదైనట్టు తెలిపారు. 2010లో ఆ సంఖ్య 499గా ఉన్నట్టు వెల్లడించారు. పౌరులు, భద్రతా దళాల సంఖ్య 2010లో 343 ఉండగా, గత ఏడాది ఆ సంఖ్య 122కు తగ్గినట్టు చెప్పారు. గడిచిన ఐదేండ్లలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు రూ. 1925 కోట్ల నిధుల్లో 43 శాతాన్ని అందజేసినట్టు మంత్రి తెలిపారు.

305 మంది మావోయిస్టులు హతం

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతాబలగాలు పట్టు బిగిస్తున్నాయని కేంద్రం చెబుతోంది. ఇప్పటివరకు 985 మంది మావోయిస్టులు లొంగిపోయారు, 1,177 మందిని అరెస్టు చేయగా.. కేవలం 13 నెలల్లోనే 305 మంది మరణించారు. అయితే మావోయిస్టుల పేరుతో దండకారణ్యంలో రక్తపుటేర్లు పారుతున్న తీరుపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మావోయిస్టులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ.. స్థానిక జనాన్ని తమవైపు తిప్పుకుంటూ.. వారి ప్రభావాన్ని బలహీనపరిచేందుకు కేంద్రం, అక్కడి





బీజేపీ పాలకులు దాడులను ముమ్మరం చేయిస్తున్నారని పౌరసమాజం ఆరోపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం భద్రతా దళాలకు పూర్తి కార్యాచరణ స్వేచ్ఛను ఇచ్చి, అత్యాధునిక ఆయుధాలు, నిఘా నెట్‌వర్క్‌లతో మావోయిస్టుల కదలికలను ఆరా తీస్తోంది. ఇలా కీలకమావోయిస్టు నేతల్ని నిర్మూలించడం లేదా పట్టుకోవడంలో భద్రతాబలగాలు పైచేయి సాధిస్తున్నాయని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. గిరిజన వర్గాలను విస్తృత ఆర్థిక వ్యవస్థలో అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకున్నామని బీజేపీ గాలం వేస్తోందన్న విమర్శలు లేకపోలేదు. ఇన్నాళ్లు తమకు ఆయుధం అనుకునే చోట సాయిధ ప్రతిఘటనకు ప్రత్యామ్నాయాలను అందిస్తామని ఇన్‌ఫార్మర్ వ్యవస్థలతో కూడా కేంద్రం మావోయిస్టులను కోలుకోలేని విధంగా దెబ్బ తీయటానికి కారణమవుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దుకు గొర్రెలతో నిరసన, ధర్నా


మెదక్ :అమృత్ తెలంగాణ: ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమీప గ్రామాల్లో కొనసాగుతున్న ఆందోళనలు మంగళవారం 8వ రోజుకు చేరాయి. బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలతో నిరసన వ్యక్తం చేశారు. వేలాది కుటుంబాలు సన్న జీవాల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నామని, డంపింగ్ యార్డ్ పెడితే గొర్రెలు, మేకలు, గేదెలు, పశువులన్నీ ఆ ప్రాంతంలో బతికే పరిస్థితి ఉండదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లవల్లి, ప్యారానగర్, కొత్తపల్లి, గుమ్మడిదల ఇతర గ్రామాల్లో దీక్షలు కొనసాగాయి. కొత్తపల్లిలో దీక్షల్లో పాల్గొనడంతో పాటు అక్కడే వంటా వార్పు చేశారు. నల్లవల్లిలో ప్రజలు ర్యాలీ చేశారు. గుమ్మడిదల మండల కేంద్రంలో గొర్రెల మందతో వినూత్న పద్ధతిలో నిరసన తెలుపుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడంతో తహసీల్దార్ గంగాభవానీ రైతులతో చర్చించారు. డంపింగ్ యార్డ్ పట్ల రైతులకు ఉన్న అభ్యంతారాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. డంపింగ్ యార్డ్ పనుల్ని నిలిపి వేయాలని, తమ సమస్యలను చెప్పుకుంటూ పలువురు రైతులు తహసీల్దార్ కాళ్ల మీద పడి వేడుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశాలున్నందున డంపింగ్ యార్డ్ పనుల్ని నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. కాగా, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయనున్న ప్యారానగర్‌కు సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, జీహెచ్ఎంసీ అధికారులు రైతులు అభ్యంతరాలను తెలుసుకునేందుకు గురువారం ప్యారానగర్ రానున్నట్టు సమాచారం.

# ఆరంజ్ అందాల మీనూ ని చూశారా!



తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్‌లో మీనాక్షి చౌదరి నడుము ఒంపులు చూపిస్తూ నాభి అందాలతో మతి పోగొడుతోంది 'ఇచట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. మొదటి సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లోనూ ఆఫర్లు దక్కించుకోవడం ద్వారా టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకుంది. గత ఏడాది ఈ అమ్మడికి అత్యంత కీలకమైన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. 2024 ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. గుంటూరు కారం సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఆ తర్వాత వచ్చిన సినిమాలతో మీనాక్షి చౌదరికి మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా ఏడాది చివర్లో వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా భారీ విజయాన్ని తెచ్చి పెట్టింది. ఆ తర్వాత వచ్చిన మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు సైతం మీనాక్షి చౌదరిని ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. గత ఏడాది చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తు అయితే 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మరో ఎత్తు. వెంకటేష్ తో కలిసి నటించిన మీనాక్షి చౌదరికి కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయం దక్కింది. రూ.300 కోట్ల వసూళ్లు సాధించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ కాబోతుంది. యువ సామ్రాట్ ఇక మరింత జాగ్రత్తగా! సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించి మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడి క్రేజ్ విపరీతంగా పెరిగింది. తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# సాహో శ్రద్ధ రెబలిజం



ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హోలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. తో దక్షిణాదికి పరిచయమైంది శ్రద్ధా కపూర్. ఈ బ్యూటీ అందచందాలు, డీసెంట్ పెర్ఫామెన్స్ యూత్ ని ఆకర్షించాయి. బాలీవుడ్ లో బిజీ నాయికగా కెరీర్ ని కొనసాగిస్తున్న శ్రద్ధా ఇటీవలే ఎన్టీఆర్ – హృతిక్ కాంబినేషన్ లో వస్తున్న ప్రత్యేక గీతంలో నర్తించేందుకు అంగీకరించిందని కథనాలొచ్చాయి. బన్ని పుష్ప 2 లో ఆఫర్ ని కాదనుకున్నా ఎన్టీఆర్ సినిమాపై ఆసక్తిని కనబరచడంపై ఫ్యాన్స్ లో చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హోలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. శ్రద్ధా కపూర్ స్టైలిష్ , స్పైసీ అవతార్ లతో మతులు చెడగొట్టింది. అంతేకాదు శ్రద్ధా మునుపెన్నడూ కనిపించనంత రెబల్ గా కనిపించిందని యూత్ కామెంట్ చేస్తున్నారు. శ్రద్ధా కపూర్ స్టైల్ ఐకాన్‌గా చార్ట్‌లో గేమ్ ఛేంజర్ గా ఎదిగింది. ది నాడ్ ఫోటోషూట్ కోసం తెలుపు రంగు ఉన్నితో తయారు చేసిన టాప్‌ను ధరించిన శ్రద్ధా, ఆస్కార్ డి లా రెంటా అల్మారాల నుండి వన్-సైడ్ స్లీవ్‌లను ఎంపిక చేసుకుంది. తన లుక్‌ను బ్లాక్ లెదర్ షార్ట్స్ తో మ్యాచ్ చేసింది. మ్యాచింగ్ బ్లాక్ బూట్లు- చైన్ నెక్లెస్‌తో లుక్ ని యాక్సెసరైజ్ చేసింది. మినిమల్ మేకప్ శ్రద్ధాలో హోలి కంటెంట్ ని రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. శ్రద్ధా కెరీర్ పరంగా పూర్తి బిజీగా ఉంది. ఈ భామ తదుపరి మడాక్ ఫిలింస్ ఫ్రాంఛైజీలో కొనసాగుతుంది. అలాగే క్రిష్ 4లోను నటించే అవకాశం ఉందని కథనాలొచ్చాయి.


# వర్మ 'శారీ' సైకో.. ట్రైలర్ చూశారా?




ఇప్పుడు ఆయన సమర్పణలో వస్తున్న చిత్రం శారీ కూడా అలాంటిదే. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా థ్రిల్లర్ జానర్‌కి చెందినదిగా రూపొందింది. ఇటీవల సినిమాల్లో వైవిధ్యం కోసం ప్రయత్నించే దర్శకులు చాలా మంది ఉన్నప్పటికీ, రామ్ గోపాల్ వర్మ మాత్రం ఎప్పటికీ ట్రెండ్‌కి ముందుగా ఉంటాడు. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆయన నుంచి వచ్చే ప్రతి సినిమా ఏదో ఒక కొత్త అంశాన్ని హైలెట్ చేస్తోంది. ఇప్పుడు ఆయన సమర్పణలో వస్తున్న చిత్రం శారీ కూడా అలాంటిదే. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా థ్రిల్లర్ జానర్‌కి చెందినదిగా రూపొందింది. సోషల్ మీడియాలో అమాయకంగా ప్రేమలో పడడం, అది ఎలాంటి భయానక పరిణామాలకు దారితీస్తుందో చూపించే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా గిరి కృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. ఇక ట్రైలర్ విషయానికి వస్తే, శారీ ప్రధానంగా ఓ అమ్మాయి చీరలో కనిపించడాన్ని చూస్తున్న అబ్బాయి, ఆమెను వెంబడించడం, చివరకు ఆ క్రమంలో చోటు చేసుకునే భయంకర పరిణామాలను హైలెట్ చేస్తోంది ఇలాంటి కథని ఎంచుకోవడం రామ్ గోపాల్ వర్మ స్పెషాలిటీ. సోషల్ మీడియా కారణంగా యువత ఎలా ప్రభావితమవుతుందో చూపించే ప్రయత్నం చేశారు. ట్రైలర్ చూస్తే మొదట ఆరాధ్య దేవి పాత్ర మామూలుగానే కనిపించినా, ఆమె చుట్టూ అబ్బాయి తిరుగుతున్న తీరు కాస్త భయాన్ని రేకెత్తిస్తుంది. ట్రైలర్‌లో కథ ఎలా నడుస్తుందనే విషయాన్ని క్లియర్‌గా చూపించారు. ఫొటోగ్రాఫర్‌గా ఉన్న యువకుడు ఓ అమ్మాయిని చూసి ఆకర్షితుడవుతాడు. ఆమెను సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తాడు. అంతటితో ఆగకుండా ఆమె జీవితంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తాడు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు


# కాక పుట్టించే బ్యూటీ క్రేజీ ఛాన్సులకు దూరంగా!



యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీతో యువతకి బాగా రీచ్ అయింది. 'లవ్ టుడే' తమిళ అనువాద చిత్రమైనా సక్సెస్ ఆమెకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. దీంతో తెలుగులో మంచి కెరీర్ ఉంటుందని అంతా భావించారు. కానీ అమ్మడి కెరీర్ మాత్రం అలా సాగడం లేదు. 'లవ్ టుడే' తర్వాత తెలుగులో ఓ సినిమాకి సైన్ చేసింది. అదే 'సెల్ఫిష్'. దిల్ రాజు తమ్ముడు కుమారుడు అశిష్ రెడ్డి హీరోగా మొదలైన ప్రాజెక్ట్ ఇది. అయితే ఈసినిమా ప్రారంభమై చాలా కాలమవుతుంది. ఇంకా ఈ సినిమా సెట్స్ లోనే ఉంది. దిల్ రాజుసొంత నిర్మాణ సంస్థలోనే పట్టాలెక్కించిన చిత్రమిది. అయితే ఇదే సమయంలో రాజుగారు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాలు కూడా పట్టా లెక్కించారు. దీంతో నిర్మాణ పరంగా ఇబ్బందులు తలెత్తడంతో సెల్ఫిష్ ని తాత్కాలికంగా వాయిదా వేసారు.

## అమృత్ తెలంగాణ క్రీడావార్తలు

# 'చాంపియన్' ఆటగాళ్లకు గాయాలు. .ట్రోఫీలో పెద్ద జట్లకు గట్టి దెబ్బనే?



ఆడేది ఎనిమిది జట్లు.. వన్డే ఫార్మాట్ కాబట్టి బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ సాధారణమైనవే అనుకున్నా.. మిగతా ఆరు ప్రధానమైన జట్లే.. కానీ, వాటిని గాయాల బెడద వేధిస్తోంది. ఆడేది ఎనిమిది జట్లు.. వన్డే ఫార్మాట్ కాబట్టి బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ సాధారణమైనవే అనుకున్నా.. మిగతా ఆరు ప్రధానమైన జట్లే.. కానీ, వాటిని గాయాల బెడద వేధిస్తోంది.. వీరు కొత్తగా వచ్చిన కుర్రాళ్లో, మోస్తరు ఆటగాళ్లో అయితే ఫర్వాలేదు. కానీ, వీరు మ్యాచ్ ఫలితాన్ని మార్చేయగల 'చాంపియన్ ఆటగాళ్లే'. ఒకటో రెండో మ్యాచ్ లకు కాదు.. మొత్తం టోర్నీకే దూరమయ్యారు. తమ తమ జట్లను ఇరకాటంలో పెట్టారు. నాటి చాంపియన్స్ ట్రోఫీ ఫైనలిస్ట్ అయిన టీమ్ ఇండియాకు అందరికంటే ఎక్కువ 'గాయమైంది'. స్టార్ పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రానే చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. జనవరిలో ఆస్ట్రేలియాతో చివరి టెస్టులో గాయపడిన బుమ్రా తిరిగి మైదానంలోకి దిగలేదు. అతడిని ఎప్పటినుంచో ఇబ్బంది పెడుతున్న వెన్ను గాయంపై నెల రోజుల నుంచి అప్ డేట్ లేదు. అయితే, బుమ్రా స్థాయి రీత్యా అప్పటికీ చాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్ లో చోటిచ్చారు. మంగళవారం మార్పుచేర్పులకు ఆఖరి రోజు కావడంతో బుమ్రా లేకుండానే జట్టును ప్రకటించేశారు. .చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా స్టార్ పేసర్ ఔట్? కెప్టెన్ తో పాటు నలుగురు.. ఆస్ట్రేలియాకు వన్డే ప్రపంచ కప్ అందించిన కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్. అయితే, గాయం కారణంగా అతడు చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. బ్యాట్స్ మన్ స్టీవ్ స్మిత్ కు కెప్టెన్సీ ఇచ్చారు. మంచి ఆల్ రౌండర్లైన మిచెల్ మార్ష్, మార్కస్ స్టొయినిస్ లూ అందుబాటులో లేకుండా పోయారు. నిన్నటివరకు స్టార్ పేసర్ జోష్ హేజిల్ వుడ్ గాయంతో దూరమైనట్లు వార్తలు రాగా.. ఇప్పుడు మేటి పేసర్ మిచెల్ స్టార్క్ కూడా తోడయ్యాడు. వీరంతా వన్డే ప్రపంచ కప్ నెగ్గిన జట్టులో సభ్యులు. భారీ రికార్డులపై రోహిత్ గురి రెక్కలు విరిగిన కివీ న్యూజిలాండ్ జట్టులో ఇటీవల ప్రధాన ఆటగాడిగా మారిన భారత సంతతికి చెందిన ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర లాహోర్ లోని గడాఫీ మైదానంలో బంతి నుదుటికి బలంగా తాకడంతో మైదానాన్ని వీడాడు. వన్డే ప్రపంచ కప్ లో అద్భుతంగా ఆడిన రచిన్.. చాంపియన్స్ ట్రోఫీకి కష్టమే అంటున్నారు.

# క్లీన్‌స్వీప్‌పై కన్నేసి..!




భారత్, ఇంగ్లాండ్ సమరం అంచనాలకు భిన్నంగా సాగింది. పొట్టి ఫార్మాట్‌లో ఊహించినట్టుగా పరుగుల వరద పారలేదు. వన్డే ఫార్మాట్‌లోనూ అంచనా వేసినట్టుగా అమీతుమీ ఉత్కంఠ కనిపించలేదు. 3-0 క్లీన్‌స్వీప్ విజయంపై కన్నేసిన టీమ్ ఇండియా నేడు అహ్మదాబాద్‌లో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఏమాత్రం కలిసిరాని పరిస్థితుల్లో ఊరట విజయం కోసం ఇంగ్లాండ్ ఆరాటపడుతోంది. భారత్, ఇంగ్లాండ్ మూడో వన్డే నేడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఇరు జట్లు ఆడనున్న చివరి వన్డే మ్యాచ్ ఇదే.

వన్డే సిరీస్‌లో ఇంగ్లాండ్‌కు ఏదీ కలిసి రాలేదు. స్పిన్ అనుకూల పిచ్‌లపై ఇంగ్లాండ్ పేసర్లను ఎంచుకుంది. వైవిధ్యంతో కూడిన భారత బౌలింగ్ దాడిని ఎదుర్కొని పరుగులు చేయటంలో ఇంగ్లీశ్ బ్యాటర్లు నిలకడగా విఫలం అయ్యారు. టీమ్ ఇండియా ఇటు బ్యాటింగ్‌లో, అటు బౌలింగ్‌లో ప్రత్యర్థిపై స్పష్టమైన పైచేయి సాధించింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముంగిట నామమాత్రపు మూడో వన్డేలో ప్రయోగాలు చేసేందుకు భారత్ సిద్ధపడుతుండగా%ొ% ఊరట విజయం వేటలో కీలక ఆటగాళ్లు గాయాల బారిన పడకుంటే చాలనే ఉద్దేశంతో ఇంగ్లాండ్ కనిపిస్తోంది. అహ్మదాబాద్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ చివరి వన్డే పోరు నేడు.

అతడూ మెరిస్తే

ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో భారత్ మూడు లక్ష్యాలు పెట్టుకుంది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను టాప్ ఆర్డర్‌లో ప్రయోగించటం. సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావటం. యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా ప్రయోగించినా.. ఆశించిన ఫలితం రాలేదు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ నాగ్‌పూర్‌లో విఫలమైనా.. కటక్‌లో కదనోత్సాహంతో రెచ్చిపోయాడు. అదిరే సెంచరీతో పరుగుల వేటలో దూసుకొచ్చాడు. ఇక మిగిలింది స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫామ్‌లోకి రావటమే. నాగ్‌పూర్‌లో గాయంతో దూరమైన విరాట్ కోహ్లి.. కటక్‌లో ఆడినా నిరాశపరిచాడు. చాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఆఖరు మ్యాచ్‌లోనైనా కోహ్లి పరుగుల వేట మొదలెడితే జట్టు మేనేజ్‌మెంట్‌కు ఊరట దక్కనుంది. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ నిలకడగా రాణిస్తున్నారు. శుభ్‌మన్ సంప్రదాయ దూకుడు ప్రదర్శించగా.. అయ్యర్ ధనాధన్ జోరులోనే ఉన్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ బ్యాట్‌తో అద్భుతంగా రాణిస్తున్నాడు. హార్దిక్ పాండ్య బంతితో, బ్యాట్‌తో మెప్పిస్తున్నాడు. పేస్ బౌలర్లలో మహ్మద్ షమి ఫామ్ ఆందోళనగా ఉంది. అతడు ఆశించిన ప్రదర్శన చేయటం లేదు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ చివరి మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. అర్షదీప్ సింగ్, హర్షిత్ రానాలలో ఒకరు తుది జట్టులో నిలువనున్నారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి నేడు విశ్రాంతి లభించే అవకాశం ఉంది.

ఊరట దక్కేనా?

భారత పర్యటనలో ఇంగ్లాండ్‌కు ఏదీ కలిసి రాలేదు. ఆ జట్టు వ్యూహాత్మక తప్పిదాలు ప్రణాళికబద్ధంగా చేయటం ఆసక్తి రేపుతోంది. స్పిన్ పిచ్‌లపై ఇంగ్లాండ్ పేసర్లను ఎంచుకుంది. వికెట్ల వేటలో ఇది ఇంగ్లాండ్‌కు ప్రతికూల ఫలితాలు అందించింది. ఇక వైవిధ్యంతో కూడిన భారత బౌలింగ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లు పరుగులు చేయటంలో తడబాటుకు గురయ్యారు. పవర్‌ప్లేలో మెరుగ్గానే ఆడుతున్నా.. ఆ తర్వాత స్పిన్‌కు దాసోహం అవుతున్నారు. జో రూట్, హ్యారీ బ్రూక్, జోశ్ బట్లర్‌లు అంచనాలను అందుకోలేదు. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్‌లు మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచటంలో విఫలం అవుతున్నారు. బౌలింగ్ విభాగంలో ఆదిల్ రషీద్‌కు తోడుగా బ్యాటర్లపై ఒత్తిడి పెంచే బౌలర్ కరువయ్యాడు. లియాం లివింగ్‌స్టోన్, జో రూట్ పార్ట్ టైమ్ స్పిన్ భారత బ్యాటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోతుంది.

# గిల్ అద్భుత సెంచరీ.. భారీ స్కోర్ దిశగా భారత్




హైదరాబాద్ : ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో భారత్ భారీ స్కోరు దిశగా కొనసాగుతుంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జోస్ బట్లర్ భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. రెండో ఓవర్ తొలి బంతికే ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ హిట్‌మాన్ రోహిత్ శర్మను పెవిలియన్‌కు పంపాడు. దాంతో భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనంతరం రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌కు జతచేరాడు. గిల్ నిలకడగా ఆడుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలో 32వ ఓవర్ రెండో బంతిని బౌండరీకి తరలించడం ద్వారా గిల్ వన్డేల్లో తన ఏడో సెంచరీ నమోదు చేశాడు. ఆ తర్వాత దూకూడుగా ఆడే సమయంలో 2236 పరుగుల వద్ద గిల్ (112) అవుట్ అయ్యాడు. తన ఇన్నింగ్స్‌లో గిల్ మొత్తం 14 బౌండరీలు, 3 సిక్సులు బాదాడు. విరాట్ కోహ్లీ (52) అర్ధ సెంచరీ చేసి అవుట్ అయ్యాడు. మరోవైపు శ్రేయస్ అయ్యర్ దూకూడుగా ఆడుతూ స్కోరును పెంచుతున్నాడు. ప్రస్తుతం భారత జట్టు స్కోరు37 ఓవర్లకు247/3గా ఉంది క్రీజులో అయ్యర్(70), రాహుల్(3) పరుగులతో ఉన్నారు.

## 13 పరుగులు.. 50వ సెంచరీ..

భారీ రికార్డులపై రోహిత్ గురి అయితే, బుధవారం అహ్మదాబాద్ లో జరగబోయే మూడో వన్డేలో మాత్రం రోహిత్ సూపర్ హిట్ మ్యాన్ గా నిలవడం ఖాయం. కెరీర్ ప్రారంభంలో మిడిలార్డర్ లో దిగి.. పరుగులు చేయలేక ఇబ్బంది పడి.. ఓపెనర్ గా దిగాక వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరమే రాని క్రికెటర్ టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ. కొంత కాలంగా ఫామ్ పై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న అతడు కటక్ లో ఇంగ్లండ్ తో రెండో వన్డేలో సూపర్ సెంచరీ బాది ఫామ్ లోకి వచ్చాడు. దీంతోపాటు మరికొన్ని పరుగులు చేసి ఉంటే అతడు అరుదైన రికార్డులను అందుకునేవాడే. అయితే, బుధవారం అహ్మదాబాద్ లో జరగబోయే మూడో వన్డేలో మాత్రం రోహిత్ సూపర్ హిట్ మ్యాన్ గా నిలవడం ఖాయం.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com